19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 27 మే 2025 | పేజీలు : 8

# ఎరువులను ఈపాస్ ద్వారానే విక్రయించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 26 :** ఎరువులను ఈపాస్ మెషిన్ల ద్వారానే విక్రయించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలో విత్తన, ఎరువుల డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో కచ్చితంగా బిల్లు తీసుకోవాలని,విత్తనాల అమ్మక ధర ఎప్పటికీ ఎంఆర్పీ కంటే ఎక్కువ ఉండకూడదని, విత్తనాల గడువు తేదీని తప్పకుండా పరిశీలించాలన్నారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మకూడదని,బీటీ-3 కాటన్ విత్తనాలు ,లూస్ విత్తనాలు,నకిలీ విత్తనాలు మరియు గడువు తీరిన విత్తనాల అమ్మకాలు పూర్తిగా నిషేధించినట్లు, ఇటువంటి

2లో

# పుష్కరాలు విజయవంతంలో పాత్ర వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

◆30 లక్షల మంది పుణ్యస్నాల ఆచరించారు

◆రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం పుష్కర ఘాట్) మే 26 :** సరస్వతి పుష్కరాలను ఛాలెంజ్‌గా తీసుకుని నిర్వహించామని విజయవంతంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందించారు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం సాయంత్రం సరస్వతి ఘాట్ వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 12 రోజుల నుండి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత్రదారులయ్యారని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. భగవంతుడు పుష్కరాలను నిర్వహించే అవకాశం కల్పించాడని 40 కోట్ల రూపాయలతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.15 నుండి 26 వరకు జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ఎన్నికల నిబంధనలు వల్ల పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్య మంత్రి ఆలోచన మేరకు చేసిన పుష్కరాలు దిగ్విజయం అయ్యాయని తెలిపారు. వర్షం వల్ల అంతరాయం ఏర్పడినా భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతి సంగమంలో మొట్ట మొదటిసారిగా పుష్కరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సరస్వతి మాతా 17 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దాదాపు 30 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు చేశారని, ఈ ప్రాంతానికి అన్ని లక్షల మంది ఎన్నడూ రాలేదని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మంచినీరు, అన్నదానం చేసారని అభినందించారు. రాబోవు గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా జరుపుతామని అన్నారు. తెలంగాణ లో ఎపుడు ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని తెలిపారు. కాశీ పండితులు.ప్రతి రోజు సరస్వతి నవరత్న మాలా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. మీడియా ద్వారా లక్షలాది. మంది భక్తులు వచ్చేలా ప్రచారం చేశారని,టివి ఛానళ్ల ద్వారా వీక్షించే అవకాశం కల్పించారని అభినందించారు.శాఖల సమన్వయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బ్రహ్మణోత్తములు ప్రతి రోజు వేద మంత్రాలు వల్లించారని అభినందించారు.పుణ్య స్నానాలు సంవత్సరం పాటు చేసేందుకు అవకాశం ఉందని, రాలేని భక్తులు సంవత్సర కాలంలో ఎపుడైనా పుష్కర స్నానాలు చేయొచ్చని తెలిపారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ శ సరస్వతి పుష్కరాల నిర్వహణ కోసం అహర్నిశలు కృషిచేసిన అధికారులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.చాలా తక్కువ సమయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ప్రత్యేక చొరవతో ముందస్తు ప్రణాళికల ద్వారా అధికారులకు సూచనలు జారీ చేస్తూ సలహాలు తీసుకుంటూ అందుకు అనుగుణంగా సరస్వతి పుష్కరాలు విజయవంతానికి కృషి చేశారని అభినందిం చారు.రానున్న

2లో



# బెల్ట్ షాపులపై ఉక్కుపాదం

◆రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరిక



**చురకలు ప్రతినిధి కరీంనగర్, మే 26 :** కరీంనగర్ మరియు కొత్తపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గౌరవ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ పి.ఎస్,శుభం నాగార్లే ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి బెల్ట్ షాపు నిర్వాహకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, బెల్ట్ షాపులు 24 గంటలూ తెరిచి ఉండటం వల్ల గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా అమ్ముడవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల యువత జీవితాలు నాశనమవుతున్నాయని,అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. మద్యం సేవించి బైకులు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని,కొందరు యువకులు మద్యంతో పాటు గంజాయికి కూడా బానిసలై తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. మద్యం సేవించి రోడ్డుపై వెళ్లే వారిని ఇబ్బంది పెట్టడం,ఇంట్లో భార్యాపిల్లలతో గొడవపడటం వల్ల పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై నేరాలు పెరుగుతున్నాయని సీఐ వివరించారు. తల్లిదండ్రుల గొడవలు చూసి పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని, వారి భవిష్యత్తు నాశనమవుతోందని హెచ్చరించారు.యువకులు ఎలాంటి కేసుల్లో చిక్కుకున్నా భవిష్యత్తులో ఉన్నత చదువులు,ఉద్యోగాలకు వెళ్ళడానికి పాస్‌పోర్ట్ కూడా రావని, కోర్టుల చుట్టూ

2లో

# రైతులు అధైర్యపడద్దు.. అండగా ఉంటాం..

◆కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ప్రభుత్వం

◆మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి, రాయికల్, మే 26 :** అకాల వర్షంతో తడిసిన ధాన్యానికి ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడవద్దని అండగా ఉంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు.రైతులు ధాన్యం ఆరబెట్టగా తూకం వేయడానికి సిద్ధంగా ఉందని మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉండడంతో తూకం వేసి లారీలు తెప్పించి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని అధికారులను ఆదేశించారు.తమ రైతుల సమస్యను తెలుసుకొని అండగా ఉన్న జీవన్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఒక్క రూపాయి నష్టం జరగకుండా చూస్తామని,ధాన్యం తడిసి పోకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచించారు.గతం కంటే ఈసారి రైతులు వరి పంటను అధికంగా పండిస్తున్నారని అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న వరి సాగుకు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద గాని రైస్ మిలర్ల దగ్గర కానీ ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తూకం వేసే వరకు వేచి ఉండి

2లో

## ఎరువులను ఈపాస్ ద్వారానే విక్రయించాలి

**మొదటి పేజీ తరువాయి...**కార్యకలా పాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతా యన్నారు.విత్తన డీలర్లు తగిన రికార్డులు నిర్వహించాలని,ప్రతి మండలంలో విత్తన టాస్క్ ఫోర్స్ ఉండి,వీటిలో మండల వ్యవసాయ అధికారి,ఉప ఇన్‌స్పెక్టర్‌లు ఉంటారని,ఈ టాస్క్ ఫోర్స్‌లు అన్ని విత్తన విక్రయ కేంద్రాల ను తనిఖీ చేస్తాయన్నారు. విత్తనాల సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకుడు లేదా జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాల న్నారు.ఎరువులను కేవలం ఈ-పాస్ ద్వారానే అమ్మాలని,యూరియా ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మితే తీవ్ర చర్యలు తీసుకోబడతాయన్నారు.ఈపాస్ డేటా,గ్రౌండ్ బ్యాలెన్స్ సరియైనవిగా ఉండాలని, యూరియా పంపిణీ కేవలం రైతుల ఆధార్ కార్డ్ ఆధారంగా చేయాలన్నారు. ఎరువులపై ఏవైనా సమస్యలు ఉన్నా, రైతులు మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకుడు మరియు జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు, ఎరువుల, విత్తనాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై ఉక్కుపాదం

**మొదటి పేజీ తరువాయి...**తిరగాల్సి వస్తుందని స్పష్టం చేశారు.ఈ పరిస్థితులన్నింటినీ దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని, ముఖ్యంగా సెల్ ఫోన్లు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.గ్రామాలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే బెల్ట్ షాపులు ఉండకూడదని, దీనికి ప్రజలందరూ ఐకమత్యంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఇకపై ఎవరైనా బెల్ట్ షాపులు నడిపినట్లు రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఎంతటి వారినైనా వదిలిపెట్టబో మని సీఐ నిరంజన్ రెడ్డి తేల్చి చెప్పారు.అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి ప్రజల,మీడియా సహకారం ఎంతో అవసరమని తెలిపారు.సుమారు 100 మంది బెల్ట్ షాపు నిర్వాహకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్. సాంబమూర్తి,కరీంనగర్‌రూరల్ పి.ఎస్ సబ్-ఇన్‌స్పెక్టర్ పి.లక్ష్మ రెడ్డి పాల్గొన్నారు.

## రైతులు అధైర్యపడద్దు.. అండగా ఉంటాం..

**మొదటి పేజీ తరువాయి...**తూకాన్ని ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు, యూత్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ తలారి నాగమణి రాజేష్, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఉప్పు లక్ష్మణ్,సత్యం, జలపతి రెడ్డి, మధు, పాదం రాజు,జలందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరం క్రీడా నైపుణ్యానికి బాసట



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 26 :** వేసవి శిక్షణా శిబిరం క్రీడా నైపుణ్యానికి బాసట అని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి. సత్య నారాయణ అన్నారు.గత 25 రోజులుగా రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందునిర్వహించబడుతున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు, ఔత్సాహిక క్రీడాకారులందరికి క్రీడా దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరంలో సెలవులలో బాల బాలికలకు 25 రోజుల పాటు క్రీడా అంశాల మీద శిక్షణ శిబిరం నిర్వహించడం ద్వారా వారిలో మానసిక పరిపక్వతకు ఎదుగుదలకు, జీవితంలో సాదించాలనే తపన పట్టుదల పెరగడమే కాకుండా వివిధ క్రీడాంశాలలో ఆసక్తి కనబర్చి ప్రతి ఒక్కరిలో గెలుపొందలనే ఆకాంక్ష ,పోటీతత్వం,తపన క్రమశిక్షణ అలవర్చు తుందని తెలిపారు.గతంలో వేసవి సెలవులలో వివిధ ఊర్లకు, గ్రామాలకు వెళ్లడం అక్కడ కొత్త కొత్త విషయములు తెలుసుకోవడం సరదాగా గడపడం జరిగేదని కాని నేటి సమాజంలో ఇప్పుడున్న వాతవరణంలో సెల్ ఫోన్, టివిలు చూడటం వలన పిల్లలలో క్రీడాలపై ఆసక్తి తగ్గి మానసికంగా తమా విలువైన జీవితాన్ని ఎంతో కోల్పోతున్నరని కావున క్రీడాలపై ఆసక్తి కనబర్చడం వలన అవి మన భావి భారత జీవితానికి బాటలు వేయటకు ఎంతో దోహదపడగలవని తెలిపారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతి నిధ్య సంఘాలనాయకులు వై.వి.రావు, సమ్మయ్య,అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు,పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం,గౌరవ కార్యదర్శి వి. సునీల్ ప్రసాద్, క్రీడల సమన్వయకర్త కే.వెంకట నరసింహా రెడ్డి, సీనియర్ క్రీడా కారులు జవ్వాజి అంజి,గంధం శ్రీనివాస్,సదానందం,శిక్షకులు ముఖేష్ కుమార్,అగ్గి నాగరాజు,రవి,తో పాటు ఇతర విభాగాల అధికారులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పుష్కరాలు విజయవంతంలో పాత్ర వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు









**మొదటి పేజీ తరువాయి...** గోదావరి పుష్కరాలకు శాశ్వత సదుపాయాలు కల్పిస్తామని,పుష్కరాల ముగింపు సందర్భంగా చిరుజల్లులు కురవడంతో ఆ దేవతల అనుగ్రహం అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం చిన్న గ్రామం అని ఈ గ్రామంలో ఇంత గొప్ప మహా సరస్వతీ పుష్కరాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు.5 నెలల ముందు నుండి ప్రణాళికలు సిద్ధం చేశామని అందుకు అనుగుణంగా ప్రభుత్వం 40 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని,వాటి ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన చేశామని అన్నారు. పుష్కరాల నిర్వహణకు సహకరించిన స్థానిక ప్రజలకు,అధికారులకు క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.సరస్వతి పుష్కరాలు మొదటి 12 రోజులు ఆది ఆరంభమని, సంవత్సర కాలం పొడవున ఈ సరస్వతీ పుష్కరాలు కొనసాగుతా యని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ నాగఫణి శర్మ, ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మదన్ మోహన్, మక్కన్ సింగ్, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.అనంతరం సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం వీక్షించారు.

## సహకార సంఘాల ద్వారా 3 వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు**

**-గుంజపడుగు ప్యాక్స్ కార్యాలయం నందు పీఎం కుసుమ్ క్రింద సోలార్ ప్రాజెక్ట్ మంజూరు పత్రాలు అందించిన మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని,) మే 26 :** 3 వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐ.టి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథని మండలం గుంజ పడుగు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ లో 2.90 కోట్ల నిధులతో పీఎం కుసుమ్ కార్యక్రమం క్రింద చేపట్టనున్న సోలార్ ప్రాజెక్టు మంజూరి పత్రాలను రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కే. రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం కుసుమ్ పథకాన్ని రైతులకు, ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాలకు అనుకూలంగా ఉండేలా రాష్ట్రంలోనే మొదటిసారిగా మన జిల్లాలో 4 చోట్ల సోలార్ ప్రాజెక్టు మంజూరు చేసుకున్నామని , దీనికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక అభినం దనలు తెలిపారు.పిఏసిఎస్ మంథని, పిఏసిఎస్ అప్పన్నపేట, పిఏసిఎస్ కాల్వ శ్రీరాంపూర్, పిఏసిఎస్ ధర్మారం, పిఏసిఎస్ చొప్పదండి పరిధిలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం కరీంనగర్ సహకార బ్యాంకు నుంచి 3కోట్ల రూపా యల రుణం మంజూరు చేసినందుకు సంబంధిత అధికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి సంవత్సరం వ్యవసాయ సహకార సంఘాలకు సోలార్ ప్రాజెక్టు ద్వారా 50 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్న ప్యాక్స్ ద్వారా సంవత్స రానికి 7300 కోట్ల రూపాయల లావా దేవీలు జరుగుతు న్నాయని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పెట్రోల్ పంప్, రైస్ మిల్ వంటి వివిధ వాణి వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు కృషి జరుగుతోందని అన్నారు.జిల్లాలో ఉన్న 131 పిఏసిఎస్ లలో కూడా పీఎం కుసుమ్ క్రింద సోలార్ ప్రాజెక్టు విస్తరించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాలను తీరుస్తూ మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సం ఘాలకు ఆదాయ వనరులు సృష్టిస్తు న్నామని మంత్రి తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాలను బలోపేతం చేసేందు కు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులకు, పరిశ్రమలకు గృహ వినియోగదారులకు ఇబ్బంది రావద్దని ప్రజా ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుకొని వచ్చిందని, 3 వేల మెగావాట్ల ఉత్పత్తి మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు.రైతు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 2 లక్షల రూపాయల రుణ మాఫీ, రైతు భరోసా,ఆధునిక పరికరాల సబ్సిడీ, సన్న వడ్లకు బోనస్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నా మని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని అన్నారు.విద్యుత్ వినియోగం పెరిగినప్పటికీ ఎక్కడ కూడా కోతలు విధించడం లేదని, 200 యూనిట్ల వరకు ఉచితంగా పేదలకు సరఫరా చేస్తున్నామని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పీఎం కుసుమ్ క్రింద ప్రతి మండలంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చిందని, మన జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చే కూడా సోలార్ ప్రాజెక్టు పెట్టించాలని నిర్ణయించి ముందుగా గుంజపడుగు, అప్పన్నపేట, ధర్మారం కాల్వ శ్రీరాం పూర్ 4 ప్యాక్స్ ఎంపిక చేసి అవసర మైన భూమి గుర్తించి మం జూరు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో సిరిసిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి రాజీవ్ యువ వికాసం రుణాలు అందించాలి

**-కాంగ్రెస్ నాయకుల ప్రమేయం లేకుండా, అధికారులు పారదర్శకంగా ఎంపిక చేయాలి**

**-భారతీయ జనతా పార్టి సినియర్ నాయకులు గుజ్జే గంగాధర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (26) :** అర్హులందరికి రాజీవ్ యువ వికాసం రుణాలు అందించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టి సినియర్ నాయకులు గుజ్జే గంగాధర్ అన్నారు. సోమవారం మండలంలోని వేములకుర్తి గ్రామంలో పార్టీ నాయకులతో ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు రాజీవ్ యువ వికాసం పథకానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక షరతులు పెట్టి దరకాస్తు దారులకు ఇబ్బంది కలగచేస్తుదన్నారు.రాష్ట్రంలో 16లక్షల 20వేల 441 మంది యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర ప్రభుత్వం 250 కోట్లకు కేటాయిస్తున్నామని,లక్షల మందికి పథకం వర్తిపజేస్తామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క చెప్పారని, లబ్దికారులు 16 లక్షల పైన మంది ఉన్నందున ప్రభుత్వము 15 వేల కోట్లు కేటాయించి దరకాస్తు చేసుకున్న ప్రతి విరుపేద యువతీ, యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్దిచేకుర్చె విధంగా చూడాలని, ఇందులో కాంగ్రెస్ పార్టీ మంత్రులు,ఎమ్మెల్యేలు యకులు ఎవరి ప్రమేయం లేకుండా అధికారులే పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని, గ్రామీణ స్థాయిలో కొందరు పథకం ఇప్పిస్తాని చేతివాటం చూపించే అవకాశం ఉందని,అలాంటివి జరిగితే అరుహులైన యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఉన్నతస్థాయి అదికారులు సివిల్,తదితర అంక్షాలు లేకుండా యువవికాసం పట్ల అప్రమత్తంగా వ్యవహారించి రుణాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఓబిసి మెర్చా మండల అధ్యక్షుడు మాలేపు శ్రీనివాస్, శక్తి కేంద్రల ఇంచార్జీ కోటగిరి వెంకటస్వామి,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి గంగారెడ్డి, బిజేపి నాయకులు అరె రమేష్, గుడ్ల నాగరాజు ,అరె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 26 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్.లత,కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో ఉద్యోగం రావడం వరం లాంటిది : జి.యం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 26 :**

సింగరేణి లో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహి స్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన,మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 05 గురికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను సోమవారం జి.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యత తను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర రావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, డివై.పి.ఎం.వి.సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్లో స్టేట్ ర్యాంక్ సాధించిన వివేకానంద స్కూల్ విద్యార్థి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,మే 26 :** వివేకానంద విధ్యనికేతన్ స్కూల్ 10వ తరగతి చదివిన విద్యార్థి వాసాల శ్రీవత్సవ s/o శేషాషయన 10 వతరగతిలో 574 సాధించి మరియూ పాలిసెట్ లో 114 మార్కులు సాధించి స్టేట్ 78 వ ర్యాంక్ సాధించినందున వాసాల శ్రీ వాస్నావ ను పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు అభినందించారు.

## మెట్‌పల్లి మున్సిపల్‌లో రాజీవ్ వికాస్ ఇంటర్వ్యూ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 26 :** పురపాలక సంఘం లో ఎస్ టి,మైనారిటీ, క్రిస్టియన్, ఈ బి సి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది పలువురు బ్యాంకు మేనేజర్లు మరియు కమిషనర్ టి మోహన్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి వారు చేసే వ్యాపారం పై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, టిఎంసి సోమిడి శివ,ముజీబ్, బ్యాంక్ మేనేజర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డికి విన్నవించిన గుట్రాజ్ పల్లి గ్రామస్తులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 26 :** ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ సోమవారం గుట్రాజ్ పల్లి గ్రామస్తులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసి విన్నవించారు. జగిత్యాల రూరల్ మండలంలోని గట్రాజ్ పల్లె గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమణలు జరుగుతున్నాయని, ప్రభుత్వ భూమి ఆవరణలో ఉన్న భూములను చదును చేసి అన్యాక్రాంతం చేస్తున్నారని, గుట్రాజ్ పల్లె గ్రామస్తులు కలిసి ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని, చొరవ తీసుకోని గట్రాజ్ పల్లె భూములను కాపాడాలని జీవన్ రెడ్డిని కోరారు. సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి, గుట్రాజ్ పల్లె భూములను తప్పకుండా పరిరక్షిస్తామని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడడం తన బాధ్యత అని అన్నారు. సర్వేయర్ తో ప్రభుత్వ భూమి హద్దులు నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ కు లేఖ రాస్తానని తెలిపారు.

## స్మశానవాటిక బోర్ మోటర్ చోరీ



**చురకలు విలేకరి, బీర్ పూర్, మే 26 :** బీర్ పూర్ మండల కేంద్రంలో స్మశాన వాటిక బోర్ మోటర్ దొంగిలించారు. గత సంవత్సరం కూడ దొంగిలించగా దొంగలు మళ్ళీ కొత్త మోటారు బిగించగా సోమవారం ఉదయం అటుగా వెళ్లిన వారు చూసి గ్రామస్థులకు తెలుపగా పరిశీలించిన గ్రామస్తులు బీర్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# పిల్లల మానసిక వికాసం కృషి చేయాలి

**-తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 26 :** పిల్లలు మానసిక వికాసంతో ఎదిగేలా చూడటంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్స్ లో బ్రైట్ మైండ్స్ గ్రాడ్యుయేషన్ సెరేమాంట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు మొబైల్ అలవాటు కారణంగా వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, బాల్యాన్ని దారి మళ్లిస్తున్న ఆధునిక జీవనశైలని పేర్కొన్నారు. మానసిక వికాసానికి ఆటలు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, మంచాల కృష్ణ , సిరిసిల్ల శ్రీనివాస్, డాక్టర్ మోహన్ రెడ్డి, రమణారెడ్డి, నరేష్, వెంకటేష్, గంప వేణు, రమేష్, పిల్లలు, పిల్లల తల్లితండ్రులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి ముఖ్యం కాదు... గ్రామ ప్రాముఖ్యత ముఖ్యం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 26 :** తనకు పదవి ముఖ్యం కాదని గ్రామ ప్రజలకు సేవ చేయడమే సౌభాగ్యం అని రామగిరి మండలం ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. గ్రామం లో నీ బోర్ మోటార్ పూర్తిగా కాలిపోవడం తో గ్రామంలో నీటి సమస్య ఏర్పడడంతో గ్రామస్థులు లావణ్య ను మోటార్ కావాలని అడిగిన వెంటనే మోటార్ నూతన విద్యుత్ మోటార్ ను కొనుగోలు చేసి బోర్ కు బిగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ప్రజలకు సేవ చేయడం లో ముందుంటానని అన్నారు.రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలోనీ కాలనీ వాసులు మంచి నీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్యని బోర్ మోటార్ కావాలని అడగగా నే కొనివ్వడం జరిగింది మానవతా దృక్పథంతో సానుకూలంగా స్పందించి పదవి ఉన్నా లేకున్నా గ్రామ సేవే నా లక్ష్యం అని లావణ్య అన్నారు . లావణ్య మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా అలాగే నాకు పదవి ఉన్నా లేకున్నా, నేను గ్రామ సేవ చేయడంలో ముందు ఉంటానని అన్నారు. ముందు ముందు గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని అన్నారు. నూతన మోటర్ కొని బోర్ కు బిగించడంతో గ్రామస్తులు లావణ్య నాగరాజు లకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమం లో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**

**-స్థానిక యువత నైపుణ్యం పెంపోందించి పరిశ్రమల స్థాపనకు కృషి**

**-డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్వర్క్ లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రోటో టైపింగ్ &ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని,) మే 26 :** ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంథని పట్టణంలో బాస్ డిపో సమీపంలో డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్వర్క్ లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రోటో టైపింగ్ & ఇన్నోవేషన్ సెంటర్ ను రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,టీ వర్క్స్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సాంకేతికత పరంగా వారికి ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీసుకుని వచ్చేందుకు మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైపింగ్ & ఇన్నోవేషన్ సెంటర్ ఉపయోగపడు తుందని అన్నారు.మంథని పట్టణంలో టీ వర్క్స్ బృందం నుంచి 3 శిక్షకులను నియమిస్తామని,భావితరాల కు విజ్ఞాన నిలయంగా మంథని ప్రాంతం నిలవాల ని కృషి చేస్తున్నామని అన్నారు.స్థానికంగా ఉన్న పిల్లలకు కింది స్థాయి నుంచి సంపూర్ణ పరిజ్ఞానం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.మన జిల్లా పరిధిలో ఉన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు ప్రోటో టైపింగ్ & ఇన్నోవేషన్ సెంటర్ను పరిశీలించేలా చూడాలని కలెక్టర్కు మంత్రి సూచిం చారు.పాఠశాల విద్యార్థులకే కాకుండా ఐటిఐ,పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కూడా వీటిని వినియోగించుకోవాలని అన్నారు.రైతులకు ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి వారికి వచ్చే వివిధ ఆలోచనలు కూడా కార్యరూపం దాల్చేందుకు సహకారం అందిస్తామని అన్నారు. ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ కు దాదాపు 250 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతమైన మంథనిలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ తీసుకొని వచ్చామని, భవిష్యత్తులో ఇక్కడ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని చూపించి అనేక కంపెనీలను తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. పని చేసినట్లయితే పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు కూడా సహకారం అందు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సంచాలకులు జోగేందర్, ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మా ఆస్తి మాకు ఇప్పించండి సారూ.....

**-ప్రజావాణిలో కలెక్టర్ను కోరిన వృద్ధ దంపతులు..**

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 26 :** తమ ఇళ్లు, ఖాళీ స్థలాన్ని అక్రమంగా పేరు మార్పిడి చేసుకున్న దానిని రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ ధర్మపురి మండలం నాగారాం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ను కోరారు. వివరాల్లోకి వెళ్లితే జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నాగారాం గ్రామానికి చెందిన సురకంటి లింగారెడ్డి దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉండగా, వారికి వివాహమైంది. వీరిలో పెద్ద కుమార్తె సింగిరెడ్డి సరోజ తమ పేరునా ఉన్న ఇంటితో పాటు 16 గుంటల ఖాళీ స్థలాన్ని అక్రమంగా తమకు తెలియకుండా పేరు మార్పిడి చేయించుకుంది.అనంతరం ఆ ఆస్తిని తన అల్లుడైనా సంకపాని సతీష్ పేరిట మళ్ళీ పేరు మార్పిడి చేసి తమను ఇంటి నుండి గెంటివేశారని గోడు వెల్లబోసుకున్నారు.తన భార్య పక్షవాతంతో బాధపడుతుందని, తాము ప్రస్తుతం ఓ రేకుల షెడ్డులో నివాసం ఉంటున్నామని, తమ ఆస్తిని అక్రమంగా పేరు మార్పిడి చేసుకొని, తమను ఇంటి నుంచి గెంటివేసిన వారిపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోని తమ ఆస్తిని తమకు ఇప్పించాలని వేడుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 26 :** ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి సోమవారం వెళ్తుండగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ట్రైనీ ఏస్ ఐ లక్ష్మణ్ ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటం ఫోటో కాల్ ప్రకారం పెట్టలేదని బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య జరిగిన గొడవను పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్తున్నారనే సమాచారం అందుకొని ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు.ముందస్తు అరెస్టు అయిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి.పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి. పందిర్ల శ్రీనివాస్ గౌడ్.గంట బుచ్చగౌడ్. మెండే శ్రీనివాస్ యాదవ్. బుచ్చిలింగ్ సంతోష్ గౌడ్,మాన్ సింగ్.ముందస్తుగా అరెస్టు చేసి అనంతరం వదిలిపెట్టారు.

## సిపి గౌస్ ఆలం జమ్మికుంటలో ఆకస్మిక తనిఖీ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 26 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఈరోజు జమ్మికుంట పట్టణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ను సందర్శించి, స్టేషన్ కార్యకలాపాలను పర్యవేక్షించారు. పోలీస్ అధికారులతో మాట్లాడి, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. అనంతరం, పోలీస్ కమిషనర్ జమ్మికుంట రైల్వే స్టేషన్, గాంధీ చౌరస్తా వంటి ముఖ్యమైన రద్దీ ప్రాంతాలను సందర్శించారు. ఈ ప్రాంతాల్లో ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను పరిశీలించారు. రద్దీ ప్రాంతాల్లో నిఘా పటిష్టం చేయాలని, నేరాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పోలీస్ కమిషనర్ వెంట స్థానిక జమ్మికుంట ఇన్స్పెక్టర్ నిరంజన్ గౌడ్ అధికారులు కూడా ఉన్నారు.

# మావోయిస్టు అధినేతను చంపితే నక్సలిజం పోతాదనేది భ్రమే

**-మూలాలను గుర్తించి పరిష్కరించకుండా హత్య చేయడం దురదృష్టకరం**
**-సిపిఐ 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపు**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 26 :** మావోయిస్టు పార్టీ అగ్రనేత సెంట్రల్ కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావును తుద ముట్టించడం ద్వారా బిజెపి ప్రభుత్వం నక్సలిజం పోతుందని భ్రమ పడడం దురదృష్టకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి మరియు వెంకటస్వామి అన్నారు ఒక వీరుడు మరణిస్తే వేల మంది పుట్టుక వస్తారన్నారు భూమి కోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం దోపిడీకి వ్యతిరేకంగా పుట్టు కొచ్చిందే నక్సల్బర్ ఉద్యమం అన్నారు అవి కొనసాగినంత కాలం ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈరోజు కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్టుబడిదారుల కొమ్ముకాస్తుంది అన్నారు. ఆక్రమంలోనే అటవీ ఖనిజ సంపద కోసం నక్సలిజాన్ని మార్చి 2026నాటికి అంతం చేస్తామని భీష్మించడం సిగ్గుచేటు అన్నారు ఇతర దేశాలు రాష్ట్రాల మధ్య శాంతి చర్చలు పరిష్కార మార్గాలు దొరికాయి అన్నారు ఒక వ్యవస్థ కోసం ఉద్యమిస్తున్న మావోయిస్టు పార్టీ శాంతి ఆపరేషన్ కగారి పేరుతో నక్సల్స్ ఎన్కౌంటర్ పేరుతో హత్య చేస్తున్నారని మండిపడ్డారు నక్సలిజం మూలాలను చర్చించి పరిష్కరించకుండా ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేయడం సరికాదన్నారు అనారోగ్యంతో హాస్పిటల్ వెళ్ళిన మావోయి శాఖ నంబాల కేశవరావు కాల్చి చంపడం దురదృష్టకరమన్నారు చట్టరీత్యా కోర్టులు జైలుకు పంపించ కుండా ఎదురు కాల్పుల పేరుతో కేంద్ర ప్రభుత్వం హత్య చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు వెంటనే న్యాయ వించాను జరిపించాలని డిమాండ్ చేశారు కులాల మతాల మధ్య చిచ్చుపెట్టి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారతత్వం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమాల సిద్ధంగా ఉందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమల్లో వైఫల్యంతో అతిపెద్ద కాలంలోనే ప్రజా వ్యతిరేకత మూటకటు కుందన్నారు దేశంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై సమస్యల పోరాటాలకు సిద్ధమైనందుకు జిల్లా మహాసభల్లో భవిష్యత్తు కారు చిన్న రూపొందించుకోవడం జరుగుతుందని సిపిఐ ఆధ్వర్యంలో ఈ ఏడాది గల్లి నుంచి ఢిల్లీ వరకు మహాసభల సంవత్సరంగా మారిందన్నారు కరీంనగర్ జిల్లాలో 300 గ్రామాల్లో 149 గ్రామ శాఖలు 16 మండల సభలు నిర్వహించడం జరిగిందన్నారు ఈనెల 27 20వ తేదీల్లో కరీంనగర్ నగరంలోని మధు గార్డెన్ లో జరిగే సిపిఐ జిల్లా 23వ మహాసభలో విజయ వంతం చేయాలని మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ హాజరవు తున్నారు. ఈ ప్రెస్ మీట్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కొయ్యడ సృజన్ కుమార్,బోయినీ అశోక్ టేకుమల్ల సమ్మయ్య,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు న్యాలపట్ల రాజు,కిన్నెర మల్లమ్మ కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్,బ్రాహ్మణపల్లి యుగేందర్,బోనగిరి మహేందర్,మచ్చ రమేష్, కంది రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వారధి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై విచారణ జరిపించాలి

**-వారధి ఇంఛార్జి రిటైర్డ్ అధికారి ఆంజనేయులును తొలగించాలి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 26 :** జిల్లాలోని వారథి ద్వారా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు మేరిట్ ప్రాతి పదికన కాకుండా డబ్బులు దండుకుని రిక్రూట్మెంట్ చేసారని దానిలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీకిరణ్ గారికి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఫ్) ఆధ్వర్యం లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ మాట్లాడుతూ వారథి పేర కరీంనగర జిల్లా కేంద్రంలో ఉద్యోగుల దందా నడుస్తున్న సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవటంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కరీం నగర్ జిల్లా కేంద్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకై వారధి కార్యాలయన్ని గత పది సంవత్సరాల కిందట ఏర్పాటు చేశారు అదిప్పుడు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. 'లక్ష కొట్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం పట్టు' అన్నా చందంగా వారథి సోసైటి తయారైంద న్నారు ప్రభుత్వ మేడికల్ కాలేజిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై మేరిట్ ప్రాతి పదికన భర్తి చేయాల్సి ఉండగా అన్ని తానై చక్రం తిప్పుతున్న సంబందిత రిటైర్డ్ అధికారి ఆంజనేయులు తన దగ్గర కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించటం జరిగింది ఇట్టి ఘటనపై పలుమార్లు జిల్లా కలేక్టర్ గారికి ఫిర్యాదు చేసిన పట్టించు కోవటం లేదన్నారు. కంచే చేను మేసింది అన్నా చందంగా ఆ రిటైర్డ్ ఉద్యోగి వ్యవహారి స్తున్న తీరు అసహనంగా ఉందన్నారు సంబంధిత ఇంచార్జీ ఉద్యోగిని తోలగిం చకుండ జాప్యం చేయడంపై నిరుద్యో గులకు పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. మెడికల్ కళాశాల నిర్వ హణకై గతేడాది అక్టోబర్/నవంబర్ మరో ఉద్యోగాలకై నోటిఫికేషన్ జారీ చేసి ఆరు నేలలు గడుస్తున్న ఎందుకు రిక్రూట్మెంట్ చేయాట్లేదంటూ ప్రశ్నిం చారు వారధి ఇంఛార్జి ఆంజనేయులు డబ్బులు దండుకోని ఆనార్హులకు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారన్న భావన నిరుద్యోగుల్లో రోజురోజుకి బలపడు తుందన్నారు. వారథి సోసైటిలో జరుగుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అవినీతి అక్రమాల రిక్రూట్మెంట్ అవకతవకలపై బహిరంగ విచారణ జరిపించాలన్నారు పారదర్శకంగా/మేరిట్ ప్రాతిపదికన ఉద్యోగా నియామకాలు చేపట్టడంలో జిల్లా అధికారులు విఫలం అయ్యారని కరీంనగర్ జిల్లా హెడ్క్వార్టర్స్ లో సరైన ఎమ్మెల్యే,మంత్రి లేకపోవటం మూలంగానే సంబంధిత అధికారులు ఆడిందే ఆటగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారని అన్నారు ఇకనైన మంత్రి పోన్నం ప్రభాకర్ గారు కల్పించుకోని వారధిలో జరిగిన ఉద్యోగాల ఆక్రమాలపై విచారణ జరిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ డిమాండ్ చేశారు లేని యెడల జిల్లాలోని నిరుద్యోగులను కలుపుకోని వారధి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడుతామని హేచ్చారించారుఈ కార్యక్రమంలో నగర నాయకులు లింగంపల్లి రాజు, శ్రవణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండారంలో ఇంటింటికి పెద్దమ్మ తల్లి జోగు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 26 :** కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో ముదిరాజ్ సోదరులు పెద్దమ్మ తల్లి జోగును సోమవారం నిర్వహించారు. ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి



కొలుపులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బియ్యం భక్తుల వద్ద నుండి సేకరించి పెద్దమ్మ తల్లికి బోనం సమర్పిస్తారు. కాగా మంగళవారం నుండి కొలుపు ఉత్సవాలు ప్రారంభమై బుధవారం సాయంత్రం పెద్దమ్మ తల్లి వద్ద బోనాలు సమర్పణతో బోనాల ముగుస్తాయి. అలాగే పెద్దమ్మ తల్లి వద్ద ఇప్పటికే భక్తులు చేరి పూజలు చేయడం జరుగుతుంది. పంబాల పూజారులు పెద్దమ్మ తల్లి వద్ద పూజలు నిర్వహించి కొలుపు ఉత్సవాలను ప్రారంభించారు. రెండు రోజులపాటు గుండారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొననుంది.

## రోగులకు అంబలి పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 26 :** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన వంజరి దుబ్బయ్య తండ్రి నాగయ్య 23వ వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్లో రోగులకు అంబలి దానం చేశారు. ఈ సందర్భంగా దుబ్బయ్య మాట్లాడుతూ తన తండ్రి నాగయ్య పేరిట జ్ఞాపకార్థము వర్ధంతిని పురస్కరించుకొని రోగులకు సోమవారము అంబలి ఉచితంగా పంపిణి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జి సత్య నారాయణ,సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి,సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి నందికిషన్, మెండే శ్రీనివాస్ యాదవ్,పందిర్ల సుధాకర్, లక్కాకులబాబు, మేగి దేవయ్య, మేగిరాజు పాల్గొని రోగులకు అంబలి పంపిణీ చేశారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై ప్రచార వాహనాలు ప్రారంభం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 26 :** జిల్లాలో సుమారు 3000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయడమే లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించేందుకు ఊరురా ప్రచారం చేసేందుకు వాహనాలను అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని అన్నారు. మూడేళ్ల పాటు కష్టపడితే 30 సంవత్సరాల పాటు రైతులకు నికర ఆదాయం వస్తుందని అన్నారు. ప్రభుత్వం తరపున ఈ సాగుకు సబ్సిడీ కూడా ఉందని తెలిపారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై జిల్లాలో నెలరోజుల పాటు విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ నిర్వాహకులు ప్రతిక్ పట్నాయక్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సత్కారం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 26 :** కరీంనగర్,వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన




విద్యార్థులను ప్రతి సంవత్సరం గంప వజ్రమ్మ విద్యా పురస్కార్ తో పదవ తరగతిలో అత్యధిక మార్పులు పొందిన విద్యార్థులను సోమవారం ఘనంగా సత్కరించారు, సన్మానించే కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం .రాచర్ల గొల్లపల్లి విద్యార్థిని పి.ప్రణవి అత్యధిక మార్కులు (564 )పొందిన సందర్భంగా కరీంనగర్ లో వెంకట్ ఫౌండేషన్ ఛైర్మెన్ ఫౌండర్ గంప వెంకట్ ఫౌండేషన్ సభ్యులు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్,అవార్డ్ షీల్డ్, 3000రూపాయల పారితోషికం తో ప్రణవిని పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ డి.సంజీవ్ కుమార్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. మురళీధర్ గారు మరియు ఉపాధ్యాయులు వెంకట్ ఫౌండేషన్, కరీంనగర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# రోడ్డు భద్రత పాటించి.. ప్రమాదాలను నివారించండి

**-ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) మే 26 :** రోడ్డు భద్రత పాటించి ప్రమాదాలను నివారించాలని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై హెల్మెట్ పెట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డిసిపి కార్యాలయం నుండి పెద్దపల్లి కమాన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సి ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. నేడు వాహనదారులు చాలామంది హెల్మెట్ పెట్టుకోకపోవడంతోనే ప్రమాదాలు



జరిగి మరణించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ రోడ్డుపై వెళ్లే సమయంలో రోడ్డు భద్రత గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని అలాగే అత్యధిక వేగంతో వెళ్లకుండా ఉండాలని పేర్కొన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపకూడదని ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్స్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అలాగే మైనర్లకు ఎవరైనా వాహనాలు ఇచ్చినాచో వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కెఆర్‌సి శేఖర్ ఈ డి శ్రీనివాస్ రెడ్డి జీఎం లు సతీష్ సురేష్ డి ఎం వెంకట్రాజం బి ఎం లు మల్లెతుల శ్రీనివాస్ యాదవ్ మహేందర్ డి వో లు కొట్టే భూమయ్య, గాజుల ప్రసాద్, బాల శివప్రసాద్, దూడం సతీష్ జాన్ సాగర్ రావు గుజ్జుల రాజిరెడ్డి, గంగుల కుమార్ అత్య చంద్రమౌళి, జబ్బర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమా ఆర్థిక భద్రత కల్పిస్తుంది

**-భీమా ఎండి కెఆర్ సి రెడ్డి శేఖర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) మే 26 :** జీవిత బీమా ఆర్థిక బాధ్యత కల్పిస్తుందని జీవిత బీమా పై తమవంతుగా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎండి కెఆర్ సి శేఖర్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి బ్రాంచ్ డివో మరియు సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏపీ తెలంగాణలో పెద్దపల్లి బ్రాంచ్ రెండవ స్థానంలో రావడంత రావడం జరిగింది. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి తమవంతుగా గ్రామీణ ప్రాంతాల్లో నీ రైతులకు, ఉద్యోగులకు, యువతకు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పై పూర్తిగా వివరాలు తెలియజేయాలని దాంతో పాలసీదారులు గా మారే అవకాశం ఉందని అన్నారు. చాలామందికి అవగాహన లేకనే భీమ చేయించుకోవడంలేదని అన్నారు. ఏ సమయంలో ఏం జరుగుద్దో వారికి తెలియదని దీంతో వారికి అవగాహన కల్పిస్తే వారు తప్పకుండా పాలసీ చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించి భీమా చేయించి పెద్దపల్లి రాంచి రాష్ట్రంలోనే గతంలో లాగా నెంబర్ వన్ బ్రాంచ్ తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడి శ్రీనివాసరెడ్డి డిజిఎం లు సతీష్ అట్ల సురేష్ డి ఎం వెంకట్ రాజాం బ్రాంచ్ మేనేజర్లు మల్లెత్తుల శ్రీనివాస్ యాదవ్ మహేందర్ డి వో లు కొట్టే భూమయ్య బాల శివప్రసాద్, జాన్, గాజుల ప్రసాద్ ఎస్ ఓ లు గుజ్జుల రాజిరెడ్డి , జబ్బార్ ఖాన్, గంగాధర్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్కార్ బడిలో చేర్పించండి

**-ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడి**
**-ప్రభుత్వ ఉపాధ్యాయుల ముమ్మర ప్రచారం**
**-పాఠశాలలో ప్రవేశాల పెంపునకు కసరత్తు**
**-కరపత్రాలతో ప్రచారం చేస్తున్న పలు పాఠశాల ఉపాధ్యాయబృందాలు**
**-పోస్టర్లు,కరపత్రాలతో ఇంటింటికి వెళ్ళి అడ్మిషన్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (26) :**

వేసవి సెలవులు వచ్చాయంటే చాలు ప్రైవేటు పాఠశాల సిబ్బంది తమ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరడం సహజం. విరిలాగే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా పిల్లలను తమ పాఠశాలల్లో చేర్పించండి అంటూ తల్లిదండ్రులను కోరుతు తాము పనిచేసే పాఠశాలలో ఉన్న సౌకర్యాలను



ప్రచారం చేస్తున్నారు.ఏటా బడిబాట కార్య క్రమం జూన్ నెలలో నిర్వహి స్తుండగా ఈసారి పాఠశాల ప్రధానోపా ధ్యయులు,ఉపాధ్యాయబృందాలు,అమ్మ ఆదర్శ కమిటీల సహకారంతో ఈనెల ప్రారంభం నుంచే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,యామాపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండీ, కోమటీకోండపుర్ ,వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్,ఎర్రాపుర్,ఇబ్రహీంపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని ప్రాథమిక, పాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో విధ్యార్ధలను చెర్చారని ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తు బడిబాట కోనసాగిస్తున్నారు.

**గ్రామాలలో ప్రచారం ఇలా....**

పదో తరగతి ఫలితాలు, ప్రస్తుతం ఉన్న సౌక ర్యాలు,ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, యూనిఫాం ఇలా అనేక రకాల అంశా లను ప్రచారం చేస్తున్నారు ఉపాధ్యాయు లు. ఇంటింటికి వెళ్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, నాణ్యమైన విద్య అందిస్తామని హామీ ఇస్తున్నారు.ఏఐ ద్వారా విద్యా బోధన, విశాలమైన తరగతి గదులు,కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం,సురక్షితమైన తాగునీరు, ఆహ్లాదకరమైన చెట్లు,విశాలమైన ఆటస్థలం,సుశిక్షుతులైన ఉపాధ్యాయులతో ఇంగ్లిష్ బోధన,ప్రతినెలా తల్లిదండ్రుల సమావేశం ఉంటుందంటూ ప్రచారం చేస్తున్నారు.పాఠశాలల్లోని సౌకర్యాలను తెలియజేస్తూ కరపత్రాలు,తదితర పోటోలతో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమల పోటోలను ముద్రించారు.ఆకరపత్రా లపై పాఠశాల పేరుతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అన్ని రాసి తల్లిదండ్రులను ఆకట్టుకునేలా ప్రయత్నం చేస్తున్నారు.

**ప్రవేశాల పెంపునకు కృషిచేస్తున్నం బండారి మధు విధ్యాశాఖ అదికారి (ఇబ్రహింపట్నం)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందాలు స్వచ్ఛందంగా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు,మధ్యాహ్న భోజనం, యూనిఫాం తదితర రకాల అంశాలను తల్లిదండ్రులకు వివరించి ప్రవేశాలు పెంచేలా చుస్తున్నారు.




## రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 26 :** కామారెడ్డి జిల్లా లచ్చపేట గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎల్లారెడ్డి పేట మండలం రాజన్నపేట కు చెందిన మహిళ దుర్మరణం చెందింది.పుట్టింటికి వెళ్లడానికితన పిల్లలను తీసుకొని రాజన్నపేట గ్రామంనుండి బస్‌లో మాచారెడ్డి కి వెళ్ళింది.బస్‌లో వచ్చిన కూతురును పిల్లలను మహిళ తండ్రి టి వి ఎస్ ఎక్సెల్ వాహనంపై ఎక్కించుకొని లచ్చపేట కు వెళుతుండగా అపాచీ ద్విచక్ర వాహన దారుడు మహిళ వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని డి కొట్టాడు.ఈ ప్రమాదంలో రోడ్డుపై పడ్డ మహిళా అక్కడికక్కడే దుర్మరణం చెందగా వృద్ధుడు అయిన మృతురాలి తండ్రికి గాయాలయ్యాయి . ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియవలసి వుంది.ఆమె భర్త బ్రతుకుతెరువు కోసం గల్ఫ్ వెళ్ళాడు.

## ముగిసిన సమ్మర్ కంప్యూటర్ శిక్షణ



**చురకలు విలేఖరి,కరీంనగర్,మే26 :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు కంప్యూటర్ శిక్షణ సోమవారం ముగిసింది.ఈ శిబిరంలో విద్యార్థులు కంప్యూటర్ బేసిక్స్,మైక్రోసాఫ్ట్ ఆఫీస్, ఇంటర్నెట్ కాన్సెప్ట్‌లు, ప్రాథమిక కోడింగ్ సాంకేతికతలపై శిక్షణ పొందారు.ఈ ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను అందజేసి ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపులు గ్రామాలలో ఎంతగానో ఉపయోగపడినాయని,కంప్యూటర్ శిక్షణపై గ్రామీణ ప్రజలు ఎంతగానో ఆసక్తి చూపుతు ఈ క్యాంపులో పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఇలాంటి సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తూ, గ్రామీణ ప్రజలను అన్ని రంగాలలో చైతన్యం పరిచేందుకు ముందుకు రావడం, దీనిని ఆయా గ్రామాల ప్రజలు స్వాగతించడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం మల్లేశం, ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ మహేందర్,పిడి ప్రభాకర్ కోఆర్డినేటర్ శైలజా,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా భగవాన్ యాదవ్

**చురకలు విలేకరి, ఎండపల్లి, మే 26 :** బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామా నికి చెందిన ఎలుక భగవాన్ యాదవ్ ను నియమిస్తూ ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి , జగిత్యాల జిల్లా ఇంచార్జి ముసిపట్ల లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ



సందర్భంగా భగవాన్ యాదవ్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేశంలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బీసీ లను ఐక్యం చేస్తూ, జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గాలను ఏర్పాటు చేయించి, బీసీలు రాజ్యాధికారం సాధించేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# యువత భవితకు ప్రభుత్వ పథకాలతో ధీమా

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 26 :** ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని శాతవాహన అర్బన్ అభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్రీడా మైదానంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, బెట్టింగులు,డ్రగ్స్‌కు అలవాటుపడి యువకులు భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని కోరారు. యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా యువకులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు యువత భవితకు ధీమా కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసం కలుగుతుందని,అందుకే యువజన కాంగ్రెస్ తరఫున క్రీడలను ప్రోత్సహిస్తున్నామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. యువకుల్లో మార్పు కోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలనే మంచి ఉద్దేశంతో యువకుల్లో మార్పును ఆశిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ముదావహమన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ యువత దేహదారుఢ్యంతో ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐపీఎల్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రికెటర్లు వెలికిలోకి వచ్చి ప్రతిభను చాటుకుంటున్నారని, వైభవ్ సూర్యవంశీ,యశస్వి జైస్వాల్ ఇందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రం వాసు, తాళ్లపల్లి శ్రీకాంత్, తుర్తి అరవింద్, ఎల్కపల్లి సిద్దార్థ్, ముక్కెర సతీష్ కుమార్, మహేశ్ చంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ 32 జట్లు పాల్గొంటుండగా, ప్రారంభ పోటీ తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి, మానకొండూర్ మండలం వన్నారం గ్రామ జట్ల మధ్య జరిగింది.

# లింగాపూర్‌ను కార్పొరేషన్‌లో కలిపితే ఆందోళన తప్పదు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 26 :** లింగాపూర్ గ్రామాన్ని రామగుండం కార్పొరేషన్ లో కలిపితే ఆందోళన తప్పదని బి.ఆర్.ఎస్ నాయకుడు నిమ్మ రాజుల రవి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లింగాపూర్‌ను గ్రామ పంచాయతీగా కొనసాగించాలని కలెక్టర్‌కు వినతిపత్రం నాయకుడు నిమ్మరాజుల రవి సమర్పించారు. సోమవారం నిమ్మ రాజుల రవి ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్‌ని కలిశారు లింగాపూర్ గ్రామాన్ని మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేసి గ్రామ పంచాయతీగా కొనసాగించాలని వినతి పత్రంలో కలెక్టర్‌ని కోరారు. ప్రజావాణి సందర్భంగా వినతి పత్రం తీసుకున్న అడిషనల్ కలెక్టర్ వెంటనే అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి రాశారు కలెక్టర్ అరుణశ్రీ వినతిపత్రం తీసుకొని వారి సమస్యలను విని వెంటనే ప్రభుత్వానికి ఈ వినతి పత్రాన్ని పంపిస్తామని మీ సమస్యను పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని వారన్నారు. అనంతరం నిమ్మరాజుల రవి మీడియాతో మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం 1000 ఎకరాల వ్యవసాయ భూములతో పాటు పాడి పంటలతో కళకళలాడిన లింగాపూర్ గ్రామం తదనంతరం సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఓపెన్ కాస్ట్ కు భూములు అప్పజెప్పడం వల్ల ఉపాధి కోల్పోయి వ్యవసాయం కోల్పోయి వలస కూలీలుగా లింగాపూర్ ప్రజలు మారారని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఉపాధి హామీ పనులపై గ్రామ ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారని ఇలాంటి తరుణంలో లింగాపూర్ గ్రామాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం బరువెక్కిన గుండెలపై గుదిబండ పడట్లేనని అన్నారు. టాక్సీలు అధిక పన్నుల రూపంలో ప్రజలపై భారం పడడమే కాకుండా ఉపాధి హామీ పని కోల్పోయి దిక్కు తోచని స్థితిలోకి వెళ్లారని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఎదరైతాయాని గత గత ప్రభుత్వం 2018 లో మున్సిపల్ లో విలీనం చేసినప్పటికీ ప్రజల అభీష్టం మేరకు మళ్ళీ గ్రామ పంచాయతీగా కొనసాగించిందని కాబట్టి ఈ ప్రభుత్వం కూడా పునరాలోచించుకొని జీవోను రద్దు చేసి గ్రామపంచాయతీగా కొనసాగించాలని ఈ సందర్భంగా మాట్లాడారు. నిమ్మరాజుల రవి వెంట పల్లికొండ తిరుపతి, పిట్టల రాములు, పల్లికొండ శంకర్,కన్నం మోహన్,గుర్రం రాజలింగు,పల్లికొండ మల్లయ్య,ఆర్కుటి నంబయ్య,మెడి శంకర్, నిమ్మరాజుల రజిని,పల్లికొండ కవిత,గాజుల రమ,తనుగుల మంగ,పల్లికొండ మల్లమ్మ,వేముల విజయ,పల్లికొండ రాజమ్మ,ఎల్కాటూరి శ్రావణి,ఇరికిల్ల శ్రీలత,గుండు వనిత,పిట్టల కళావతి,పల్లె లక్ష్మి,ఆర్కుటి అంజలి,పులి శంకరమ్మ, కొక్కుల కనకలక్ష్మి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జూన్ 2 వరకు కనీస వేతన చట్ట సవరణ చేయాలి

**-లేని పక్షంలో కార్మికుల చలో కలెక్టరేట్**

**-బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 26 :** తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ రెండు లోపు కనీస వేతన చట్ట సవరణ చేపట్టాలని, లేనిపక్షంలో కార్మికుల తో కలిసి చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు . కరీంనగర్లోని బిఎంఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న హైదరాబాద్ లో జరిగిన బిఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కార్మికుల సంక్షేమం కోసం కొన్ని తీర్మానాలను ఆమోదించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగాగత 18 సం,,లు గా పెండింగ్ లో ఉన్న కనీస వేతన చట్ట సవరణ చేసి తక్షణమే గెటిట్ పాస్ చేయాలని, ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ మరియూ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, ఈ ఎస్ ఐఎస్ సెంటర్ లో మందుల కొరతలేకుండాచూడాలనీ,అంగన్వాడీ, ఆశా, మిడ్- డే- మీల్స్ వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలనీ, కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనే అంశాలపై తీర్మానం చేసినట్టు వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, నాయకులు కర్ణకంటి సత్యం, మొగిలిపాళెం తిరుపతి, రేణికుంట శంకర్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నాలలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 26 :** పాలకుర్తి మండలం కన్నాల గ్రామ పంచాయతీ బోడగుట్టపల్లెలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య ఆదేశాల మేరకు మండలం అధ్యక్షుడు ఖాదర్ పాషా ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు సమావేశం సోమవారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఎ. అతిక్ మాట్లాడుతూ ఈ నెల28న జరిగే ఉద్యమకారుల సన్మాన కార్యక్రమంను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పుప్పాల కృష్ణ ,మండలం ఉపాధ్యక్షులు తగురం సతీష్,మండలం ప్రధాన కార్యదర్శి మాటూరి శశి ,మండలం ప్రచార కార్యదర్శి తిరుణహరి శ్రీనివాస్ పురహితులు ,మండలం కార్యదర్శి ముత్యాల తిరుపతి పాల్గొన్నారు.

## పట్టుదలతో విద్యను అభ్యసించాలి

**-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




**చురకలు ప్రతినిధి కమాన్ మే 26 :** ప్రతి విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసిస్తే సాధించలేనిది ఏమీ లేదని ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మంచి కొలువుల్లో కొనసాగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఇటీవల ప్రకటించిన ఎంసెట్ 2025 ఫలితాలో మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలో స్టేట్ ఫ్రిస్ట్ ర్యాంక్ సాధించిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలానికి చెందిన కుర్మ అక్షయను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు అక్షయను సోమవారం ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. ఉన్నత విద్యా మండలి ప్రకటించిన ఈసెట్ ఫలితాల్లో మైనింగ్ విభాగంలో రాష్ట స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన కుర్మ అక్షయను ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష మరియు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్,డీసీపీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని కష్టపడి చదవాలని సూచించారు. ఉన్నత విద్య చదివేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కురుమ అనిల్ కుమార్ మరియు లావణ్యలు ఒక సాధారణ మేస్త్రి కుటుంబానికి చెందినవారు. తమ బిడ్డను ఉన్నత విద్యావంతురాలిగా తీర్చిదిద్దుతూ, రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంక్ సాధించేటట్లు చేయడం గ్రామానికి, మండలానికి, జిల్లాకి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య పటేల్, బర్ల శ్రీనివాస్,పి.ఆర్. ఫౌండేషన్ ఫర్ సొసైటీ వెల్నెస్ అండ్ ఎంపవర్మెంట్ ప్రతినిధులు పోనంపల్లి రవి, కాటపల్లి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,బాంక్ మల్లేష్‌లి లు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో అక్షయ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, గ్రామానికి, జిల్లాకి, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ప్రతినిధులు ఆకాంక్షించారు.

# ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

-కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి
-ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలింపు చేయాలి
-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 26 :** జిల్లాలో వరి ధాన్యం కేంద్రాలలో ఉన్నటువంటి ధాన్యం ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే వేగవంతంగా కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలం గ్రామం సోమన్ పల్లి, ధర్మపురి మండలం గ్రామం జైన లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని వరి ధాన్యం కేంద్రాల్లో తడిసినటువంటి ధాన్యాన్ని ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు వెంటనే తరలించాలని, కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లర్లకు పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతిరోజు మిల్లులకు పంపాలి. రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు సెంటర్లలో ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. సెంటర్ ఇంచార్జ్ అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ డి ఎం జితేంద్ర ప్రసాద్ జగిత్యాల రూరల్ తహసిల్దార్ శ్రీనివాస్, ధర్మపురి ఇంచార్జి తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట రూరల్ పోలీస్ సర్కిల్ స్థాయి నేర సమీక్ష సమావేశం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 26 :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సోమవారం నాడు జమ్మికుంట రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ స్థాయి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారుల కు కీలక సూచనలు చేశారు.

**ముఖ్య సూచనలు:**

**పిటిషన్ల నిర్వహణ:** పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలి.

**పర్యవేక్షణ:** స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచుగా సందర్శిస్తూ ఎస్సైల పనితీరును పర్యవేక్షించాలి. ప్రతి నెల పోలీస్ స్టేషన్ వారీగా సర్కిల్ స్థాయిలో నేర సమీక్షలు నిర్వహించాలి.

**శాంతిభద్రతలు:** ఆకస్మిక శాంతి భద్రతల సమస్యలను ఎదుర్కోవడానికి లాఠీ, హెల్మెట్ వంటి రైట్ గేర్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలి.

**పోలీస్ స్టేషన్ నిర్వహణ :** ఎస్‌హెచ్‌ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలి.పోలీస్ స్టేషన్ మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి .రికార్డుల నిర్వహణ, కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలి.

**పెండింగ్ కేసులు :** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ ఆవరణ లోని స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదుచేసి,వేలం వేయడాని కిపై అధికారులకు తెలపాలని సూచించారు.

**విధుల నిర్వహణ:** రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్, తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు,సమన్ల అమలు వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలి.

**సెక్టార్ల విభజన:** డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించాలి. సెక్టార్లను సబ్-సెక్టార్లుగా విభజించి కానిస్టేబుల్ లను కేటాయించడం ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చన్నారు.

**నిఘా :** రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలి. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.

**అక్రమ కార్యకలాపాలు :** గంజాయి, అక్రమ ఇసుక, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై దృష్టి సారించి తగిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. గంజాయి నిర్మూలనకు పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

**సైబర్ నేరాలు :** పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. పెండింగ్ వారెంట్లను అమలు చేయాలి.

**రోడ్డు ప్రమాదాలు :** తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను "బ్లాక్ స్పాట్స్"గా గుర్తించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి.

ఈ సమావేశంలో జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ కిషోర్, వీణవంక ఎస్సై తోట తిరుపతి, ట్రైనీ ఎస్సైలు సాయికృష్ణ, దీపక్, ఆర్.ఎస్సై, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్లో పెట్టవద్దు

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
-పోత్గల్ వాసి వైద్యానికి రూ. 2లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం అందించిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 26 :** ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్లో పెట్టవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి,వాటి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.మొత్తం 182 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 36, ఎస్డీసీకి 12, డీఆర్డీఓ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్కు తొమ్మిది చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 6, జిల్లా ఉపాధి కల్పన అధికారి, నీటి పారుదల శాఖ కు 5 చొప్పున, జిల్లా సంక్షేమ అధికారికి 4, వ్యవసాయ శాఖ, జిల్లా విద్యాశాఖ అధికారి, ఏడీ టెక్స్టైల్స్, సబ్ రిజిస్ట్రర్, ఏడీ ఎస్ఎల్ఏ కు రెండు చొప్పున తదితర శాఖలకు దరఖాస్తులు వచ్చాయి.వైద్యానికి రూ. రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన బొల్లె శ్రీనివాస్ పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడు. సాయం అందించాలని శ్రీనివాస్ భార్య శంకరవ్వ కలెక్టర్ కు విన్నవించారు. దీంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించి, శ్రీనివాస్ వైద్యానికి రూ. రెండు లక్షల చెక్కును అందజేశారు. వైద్యానికి సహాయం అందించిన కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# నిరుపేద కుటుంబాలకు సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 26 :** సుందరం ఫౌండేషన్ ఫౌండర్ ,మాజీ ఎంపీటీసీ బోనాల వెంకట స్వామి సహకారంతో పలు పేద కుటుం బాలకు నగదు,బియ్యం,నిత్యవసర సరుకులు సోమవారం అందజేశారు. కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిపల్లె గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన ముక్కెర లక్ష్మి-వెంకటేష్ ల కూతురు వైష్ణవికి వైద్య ఖర్చుల నిమిత్తం 5564/- రూపాయల నగదుతో పాటు నెలకు సరిపడా నిత్య వసర సరుకులు,25కిలోల బియ్యం, అదే గ్రామానికి చెందిన పిడుగు రాము లు 58సం"ల వయసు ఇటీవల అనారో గ్యం కారణంగా చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులని పరామర్శించి వారికి 25కిలోల బియ్యం,అలాగే స్థానిక కమాన్ పూర్ గ్రామపంచాయతి ఇస్లాం నగర్ లోని పేద కుటుంబానికి చెందిన ఫహీమ్ కూతురు పర్వీన్ వివాహానికి కూడా పెళ్లి ఖర్చుల నిమిత్తం .5564/- రూపాయల నగదును అందజేశారు. సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్ పూర్ మండల మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా వారి ఇంటికి వెళ్లి ఒక్కో కుటుంబానికి సహాయాలు అందజేసి ముందు ముందు వారికి అండగా ఉంటానని తెలియజేసారు.అలాగే ఈ సహాయ కార్యక్రమాలు ఎలాంటి స్వార్థం, లాభాపేక్ష లేకుండా తను నిజాయితీగా సంపాదించిన స్వంత ఆదాయం నుంచే నిస్వార్థంగా సేవ చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, గెల్లు లింగయ్య, చెన్నోజు చంద్ర శేఖర్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, గుంజపడుగు నవీన్, కామ సంతోష్ లతో పాటు ఎండి రఫీక్, లల్లు భాయ్, దేవునూరి చంద్ర మౌళి, ఆడెపు రాజేష్, ఖాజా పాషా, రాచకొండ శ్యామ్, కురిమిళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ళ అరెస్ట్



-టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గోపతి రవీందర్

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 26 :** మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేగురుపల్లి గ్రామంలోని సోమవారంనాడు బహిరంగ ప్రదేశంలో అక్రమంగా జూదం ఆడుతున్న ఐదుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం పట్టుకుంది.టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆదేశాల మేరకు, మానకొం డూరు పోలీసులు పక్కా సమాచారంతో వేగురుపల్లి గ్రామంలో దాడులు నిర్వ హించారు.ఈ దాడులలో,బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి జూదం ఆడుతున్న రూ. 10,460/- (పదివేల నాలుగువందల అరవై రూపాయలు) నగదు మరియు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్ట్ చేయబడినవ్యక్తుల వివరాలు**

1. సుంకా శంకరయ్య, తండ్రి రాజేశం, వయస్సు 55 సం. లక్ష్మీపురం, మానకొండూరు మండలం.2. ఎల్లవాణి సంపత్, తండ్రి ఐలయ్య, వయస్సు 48 సం. వేగురుపల్లి, మాణకొండూరు మండలం.3. బురుగు రవీందర్, తండ్రి ఓదెలు, వయస్సు 55 సం., సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా.4. చెల్లపల్లి గోపాల్, తండ్రి మల్లయ్య, వయస్సు 55 సం., వేగురుపల్లి, మానకొండూరు మండలం 5. చితకాయల శ్రీనివాస్, తండ్రి మల్లయ్య, వయస్సు 54 సం., వేగురుపల్లి, మాన కొండూరు మండలం.అరెస్ట్ చేయబడిన వారిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మానకొండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ తెలిపారు. జూదం, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.